



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 10 జూలై 2025 పేజీలు 8


కాలపత్తర్–ఛత్రినాక ట్రాఫిక్–శాలిబండ పోలీస్ స్టేషన్–పురానీహవేలీ

# పోలీస్ కమిషనర్ భవనాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్









సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లో నూతనంగా నిర్మించిన కాలపత్తర్ పోలీస్ స్టేషన్,ఛత్రినాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,శాలిబండ పోలీస్ స్టేషన్,పాత నగరంలోని పురానీ హవేలిలో నగర పోలీస్ కమీషనర్ కార్యాలయ నూతన భవనాలను రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌తోపాటు హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, స్థానిక ఏమ్మెల్యేలతోకల్సి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా నూతన పోలీస్ స్టేషన్లను,పురానీహవేలీలోని నూతన పోలీస్ కమీషనర్ కార్యాలయం భవనాలను ప్రారంభించిన అనంతరం అందరికి శుభకాంక్షలు తెలియజేశారు. పురానీ హవేలి పోలీస్ కార్యాలయంను తిరిగి వాడుకలోకి తీసుకురావడంలో ఎంతో కృషి చేసిన వారందరికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. మిగతా 2లో

# రాజ్యాధికారంలో బీసీల వాటా తేల్చాలి

- బీసీల చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ
- బీసీలు బలమైన ఉద్యమాలు నిర్మించాలి
- జీవో జారీ తో ఎన్నికలు నిర్వహించారు
- ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసేందుకు కుట్ర
- ఖబర్దార్.... రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాజ్యాధికారంలో బీసీల వాతా తేల్చాలని, ఈనెల 23, 24 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో , ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోను దుర్గా నరేష్, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఢిల్లీలో జరిగే సెమినార్ ద్వారా బీసీల డిమాండ్లను ప్రధాని మోడీకి వివరిస్తామని అన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు, జనగణలో కుల గణన , ప్రత్యేక మంత్రిత్వ శాఖ వంటి డిమాండ్లతో తెలంగాణ, ఏపీ, కర్ణాటక ,తమిళనాడు రాష్ట్రాల నుంచి తరలివస్తున్న బీసీ నేతలతో భారీ ఎత్తున జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీలు బలమైన ఉద్యమాలు చేపట్టి సామాజిక న్యాయాన్ని సాధించాలని కోరారు. 76 ఏళ్లుగా కులాల లెక్కలు లేవని, బిజెపి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి అభినందనలు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసి 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాల ఫీజు రియంబర్స్మెంట్ ఎత్తేసేందుకు జరుగుతున్న కుట్రలను తాము అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం చలో ఢిల్లీ పోస్టర్ ను నేతల సమక్షంలో ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఏపీ యూత్ వింగ్ అధ్యక్షుడు విక్రం, మహిళా ఇన్చార్జ్ బోను శారద, ప్రభు, సతీష్, జిల్లపల్లి అంజి ,పగిళ్ల సతీష్, మోది రాందేవ్, కవిత, రవి యాదవ్ ,నిఖిల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్ :ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లా పూర్ ఎస్వీ నగర్, బాబానగర్ (నాచారం) లలో రూ 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాలనీలలో డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే సిసి రోడ్లను వేయిస్తు న్నానని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను సమ ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి చేస్తున్నాని తెలిపారు. ఈ కార్య క్రమంలో డిఈ రూప, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, కాలనీ అధ్యక్షులు నెమలి రవికుమా ర్, బీఆర్ఎస్ నేతలు వాసు గౌడ్, కుంటి కృష్ణ, శ్రీశైలం, సనాల రవి చారి, సాయికు మార్, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాలనీవాసులు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కాలపత్తర్-ఛత్రినాక ట్రాఫిక్-శాలిబండ పోలీస్ స్టేషన్-పురానీహవేలీ

# పోలీస్ కమిషనర్ భవనాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్




**మొదటిపేజీ తరువాయి...** ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇంకా సి.సి. కెమెరాలు పెంచడానికి నిధులను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రసంగిస్తూ ఈ భవనం గతంలో పోలీస్ కమీషనర్ కార్యాలయంగా ఉండేదని,దీన్ని గతంలో ది కొత్వాల్ హౌజ్‌గా పిలిచేవారని,1920నుంచి 2002వరకు పోలీస్ ప్రధాన కార్యాలయంగా పనిచేసిందని ఆయన గుర్తు చేశారు. పురానీ హవేలీ భవనం హైదరాబాద్ చరిత్రలోనే ఎంతో ప్రధానమైందని,నాలుగేళ్ళక్రితం దీని పైకప్పు కూలిపోయినప్పుడు పడగొట్టాలని అనుకున్నామన్నారు. మన చరిత్రను కాపాడేందుకు ఎవరైనా ఆర్థిక సహాయం చేస్తారని అనుకున్న సమయంలో ఏస్ అర్బన్ డెవలపర్స్‌ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ చలమలశెట్టి అనిల్‌కుమార్,గ్రీన్ కో గ్రూప్ సి.ఈ.ఓ. ఎం.డి.లుకల్సి దీన్ని పునరుద్ధరణకు ముందుకు వచ్చి ,దీని నిర్మాణానికి కావల్సిన ఖర్చులన్ని భరిస్తామని ముందుకు రావడంతో,2022 డిసెంబర్ నెలలో పాత కట్టడాల పునరుద్ధరణ పనులను ప్రారంభించడం జరిగిందని, ఈ పనులను డెక్కన్ టెర్రైన్ ఏజెన్సీస్‌నుంచి అర్కిటెక్చర్ మీర్ బర్కతుల్లా ఖాన్ ఎంతో బాగా పనిచేశారని ఆయన గుర్తు చేశారు. నగర కొత్వాల్ పాత నగరానికి వచ్చినప్పుడు పాత నగరానికి వస్తే,మంచి స్థలం ఉంటుందని, ఈ చారిత్రాక కట్టడాన్ని తిరిగి కాపాడినందుకు అందరికి అభినందనలు తెలియజేస్తుననట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయం బంజారహిల్స్ రోడ్డు నెం 12లో పనిచేస్తుందని,ఇకనుంచి వారంలో ఒకరోజు శుక్రవారం పురానీ హవేలీనుంచి,ఒక రోజు బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమీషనర్ కార్యాలయంనుంచి,మిగతా రోజుల్లో బంజారహిల్స్‌లోని పోలీస్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఏం.పి. ఎం. అనిల్‌కుమార్,ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ హసన్,మీర్జా రహమత్ బేగ్,ఏమ్మెల్యేలు మీర్ జుల్ఫీకర్ అలీ, మహ్మద్ ముబీన్,అదనపు సి.పి. పి. విశ్వ ప్రసాద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి. జోయెల్ డేవిస్, సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా,విజిలెన్స్ డైరెక్టర్ ఎ.ఆర్. శ్రీనివాస్,పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ ఎం.డి. ఎం. రమేష్ రెడ్డి,డి.సి.పి.లు కె. అపూర్వరావు,రక్షిత మూర్తి, ఆర్.వేంకటేశ్వర్లు,చైతన్యకుమార్‌తోపాటు వివిధ డివిజన్ల ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌలిగూడలోని శ్రీ జంగల్ విఠోబా రుక్మిణి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గౌలిగూడలోని చారిత్రాత్మకమైన జంగల్ విఠోబా దేవాలయంలో విఠోబా-రుక్మిణిల బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని శ్రీవిఠలేశ్వర బాల భక్త సమాజం కమిటీ బృందంప్రతినిధులు ప్రత్యేకంగా ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయలలో ఈనెల 13వ తేదివరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా ప్రారంభం అయ్యావని బాల భక్త సమాజం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్ జి. శంకర్‌యాదవ్, బాల భక్త సమాజం అధ్యక్షులు వి. కిషన్‌యాదవ్,ప్రధాన కార్యదర్శి పి. రాజు,ఆలయ పూజారి గోవింద్‌రాజ్ మహరాజ్,బి.జె.పి. గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షులు వి. పాండు యాదవ్,కమిటీ ప్రతినిధులు బి. వేంకటేష్ యాదవ్,రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి: తిప్పారపు లక్ష్మణ్ మాదిగ

**ఆగస్ట్ 13న పెన్షన్ దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలి**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వికలాంగులకు 4000 నుంచి రూ. 6000 వరకూ ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఇకనైనా పెంచిన ఆ పెన్షన్లను తక్షణమే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి తిప్పారపు లక్ష్మ ణ్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో నిర్వ హించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజ రైన ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికలో సమయంలో వికలాంగుల పెన్షన్ రూ. 4000/ నుండి రూ 6000, వృద్ధు లు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్స్ రూ.2000 నుండి రూ4000 పెంచుతామని హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా, ఇచ్చిన హామీని నిలపెట్టుకోవ డంలో ఘోరంగా విఫలమైందని విమర్శించా రు. అదే విధంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్స్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకొన్నారని, నేటి వరకు వాటిని మంజూరు చేయక పోవడం చాలా బాధాకరమ న్నారు. వికలాంగులకు



పార్లమెంట్ వరకు రిజర్వేషన్ కల్పించాలని, 5 శాతం జి ఓ ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్ట్ 13న హైదరాబాద్ లో జరిగే పెన్షన దారుల మహాగర్ణన సభను విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షుడు కేశపాగ రాంచందర్ మాదిగ, విహెచ్ పిఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి మారిగారి నర్సిం హ, ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్, జర్నలిస్ట్ మనోహర్, వీహెచ్ పిఎస్ నాయకులు కె.బి జయహరి, బండారిలక్ష్మి,బి.రజిత, షేక్ షభానా, వై.రా ము, జి.నర్సింహ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

## కార్మిక వ్యతరేక నల్ల లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే

**- ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్ డి చంద్రశేఖర్ , ఎరగాని నాగన్న గౌడ్,ఆదిల్ షరీఫ్**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కార్మికుల సంక్షేమం కోసం గతంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 44 కార్మిక చట్టాలను కాదని, ప్రస్తుత కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త కార్మిక వ్యతరేక నల్ల 4 లేబర్ కోడ్లను రద్దు చేయాల్సిందేనని ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్ డి చంద్రశేఖర్ , ఎరగాని నాగన్న గౌడ్,ఆదిల్ షరీఫ్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతరేక విధానాలను నిరసిస్తూ అన్ని ట్రేడ్ యూనియన్ ల దేశ వ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా హైదరాబాద్, నారాయణగూడ లో ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించింది. ఈ ప్రదర్శనలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమా నాగేంద్ర మణి, విజయ్ కుమార్ యాదవ్ నాయకులూ జగన్మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, మల్లేష్ గౌడ్, కే రాజు రెడ్డి, అబ్రహం,కొండ అన్నపూర్ణ, శ్రీదేవి, శ్రీనివాస్ గౌడ్, ప్రణీత్ కుమార్, వి ఎస్టీ పౌల్ శ్రీనివాస్, పోస్టల్ లక్ష్మీనారాయణ, లక్ష్మణ్ నాయక్, యాదయ్య, ప్రభాకర్, లక్ష్మయ్య,హమీద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి

**-మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



అమీర్ పేట,మేజర్ న్యూస్:తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తలసాని యువసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సోదరుడు తలసాని శంకర్ యాదవ్ జ్ఞాపకార్థం ఈ నెల 12 వ తేదీ వరకు నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు ఏ క్రీడల పట్ల ఆసక్తి ఉందో గుర్తించి వారిని ఆయా క్రీడల్లో ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులు కూడా చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.ప్రతి రోజు క్రీడలకు కొంత సమయం కేటాయించడం వలన శారీరకంగా,మానసికంగా ఎంతో దృఢంగా తయారవుతారని చెప్పారు. గడిచిన 9 సంవత్సరాల నుండి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న సచిన్,అతని బృందాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు.సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి ఇంటర్ కాలేజ్ లెవెల్ లో జరిగే ఈ పోటీలలో సుమారు 100 టీమ్ లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు,నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి,కూతురు నర్సింహ,శ్రీనివాస్ గౌడ్, బాబా గౌడ్,ప్రకాష్ గౌడ్,సచిన్,రాహుల్,పరమేష్,అబ్రహం, రాకేష్,అర్జున్ తదితరులున్నారు.

## హాస్టల్‌లో సౌకర్యాల లేమి.. చర్యలు తీసుకోండి

**– బీజేపి నాయకుల డిమాండ్**



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఎస్పీఆర్‌హిల్స్‌లో గల గిరిజన బాలర హాస్టల్‌ను బీజేపి నాయకలు బుదవారం సందర్శించారు. ఆ పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్ ఆద్వర్యంలో పార్టీ నేతలు హాస్టల్ పిల్లలకు అందుతున్న అహారం అలాగే వసతులను పరిశీలించి ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ వంట గ్యాస్ లేని కారణంగా సమయం 12 అవుతున్నా విద్యార్థులకు టిఫిన్ లేకపోవడం లాంటి ఘటనలపై ఆ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. వార్డెన్ సమయానికి హాస్టల్‌కు వచ్చి పిల్లలకు అందజేయాల్సిన వసతులపై దృష్టి పెట్టాల్సిన అవసరముందని ఫోన్ ద్వార డీఈఓ శామ్యూల్ రాజ్‌కు సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలను సత్యనారయణ, రామకృష్ణ , రాందారి బాబ, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, విశాల్ సింగ్, శంకర్, కాశి, భాస్కర్, గణేష్ , ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఉప్పల శ్రీనివాస్ గుప్త**



హయత్ నగర్, మేజర్ న్యూస్ః కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. బుధవారం నాగోల్ క్యాంపు కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉప్పల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువ కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నానన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కందికంటి మహేందర్, కిరణ్, రమణయ్య, సునీల్ కుమార్, గౌరీ, రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ ప్రమీల, దీపక్, రమ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తాగి నిమ్స్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎంపీ ఈటెల రాజేందర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి లో కల్తీ కల్లు సేవించడంతో అస్వస్థతకు గురైన 13 మంది స్థానికులు రాందేవ్ రావు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వారిలో కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో నిన్న రాత్రి వారిని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు త్వరగా కోలుకునేలా అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు వెంటనే అందించాల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించారు.

ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నిబంధనలు, పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు శివాజీ, రాష్ట్ర ఓబీసీ నాయకులు సీ.ఎచ్. శ్రీనివాస్ గౌడ్,సంతోష్ గుప్తా, ఫణీంద్ర శర్మ, ధార సాయి తదితరులు కూడ పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్‌మెట్ శ్రీచైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: శ్రీ చైతన్య అబ్దుల్లాపూర్‌మెట్‌లో వేడుకగా గ్రీన్ ఇండియా మిషన్ స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో వేడుకగా గ్రీన్ ఇండియా మిషన్ జరుపుకున్నారు, ఇందులోభాగంగా వాతావరణంలో వస్తున్న గ్లోబల్ వార్మింగ్ నివారించడానికి దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రాం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని అబ్దుల్లాపూర్‌మెట్ శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా అబ్దుల్లాపూర్‌మెట్ పీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ మాధవరావు, ఏ.స్ .ఐ. రమేష్ , ఏ.జీ.ఎం ఖాసిం అలీ, ప్రిన్సిపాల్ డా. నాగరాజు, కోఆర్డినేటర్స్ రమేష్, తులసి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. చెట్ల పెంపకంపై అవగాహన కలిగేలా పాఠశాల విద్యార్థులు రోడ్లపై ప్లకార్డ్స్, మొక్కలను పట్టుకొని తిరుగుతూ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ఇన్స్‌పెక్టర్ అశోక్ రెడ్డి,సబ్ ఇన్స్‌పెక్టర్ మాధవరావు, ఏ.స్ .ఐ. రమేష్ ఏ.జీ.ఎం. ఖాసిం అలీ, ప్రిన్సిపాల్ డా. నాగరాజు, కోఆర్డినేటర్స్ రమేష్ మాట్లాడుతూ... వృక్షో రక్షిత రక్షితహః మనం చెట్లను నరికివేయకుండా కాపాడినపుడే చెట్లు మనకు సకాలంలో వర్షాలు కురియడానికి, స్వచ్ఛమైన ప్రాణవాయువును ఇవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి




డస్ట్ బిన్‌లను ఉపయోగించాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్రతి ఒక్క విద్యార్థి తన ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు సామజిక స్పృహ, సమాజంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు సూచించాడు. ఈ కార్యక్రమంలో డీన్ . శ్రీకాంత్, , బోధన , బోధనేత సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు, ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్స్ ఛైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య, విద్యార్థులకు అభినందనలు తెలియ జేశారు.

# పిల్లల సమగ్రాభివృద్ధికి ప్లేస్కూల్స్ దోహదం

**▶▶ హైదర్షాకోట్ మాధవీనగర్‌లో లిటిల్ బ్లూమ్స్ ప్లేస్కూల్ నూతన ప్రారంభం**

**▶▶ అతిథిలుగా పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు రాముడు యాదవ్, సీబీఐటీ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ బాబు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పిల్లల సమగ్రాభివృద్ధికి ముందే చక్కటి పునాది పడాలని, అందుకు సరైన ప్లేస్కూల్‌లో వారిని చేర్చడం చాలా ముఖ్యమని సీబీఐటీ కాలేజి ఈఈఈ విభాగంలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ జి. సురేష్ బాబు అన్నారు. పిల్లల్లో అభ్యసన నైపుణ్యాలు పెంపొందించడం, వారిలో సృజనాత్మక ఆలోచనలు రూపొందించడం, ఉత్సుకత, ఊహాశక్తిని రేకెత్తించడం లాంటివన్నీ ముందుగా ప్లేస్కూల్లోనే అలవాటు అవుతాయని, అందువల్ల మంచి సిబ్బంది, చక్కటి వాతావరణం ఉండే ప్లేస్కూల్‌ను ఎంచుకోవడం చాలా అవసరమని ఆయన వివరించారు. బండ్లగూడ జాగీర్‌లోని హైదర్షాకోట్ ప్రాంతంలో గల మాధవి నగర్‌లో కొత్తగా ఏర్పాటుచేసిన లిటిల్ బ్లూమ్స్ ప్లేస్కూల్ ను బీఆర్ఎస్ నాయకులు రాముడు యాదవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్కూలు ప్రిన్సిపల్ జి.సౌజన్య మాట్లాడుతూ, "మా ప్రీస్కూల్లో పిల్లలకు ఆటల ద్వారా నేర్పించే విధానం అవలంబిస్తూ వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన చక్కటి వాతావరణాన్ని కల్పిస్తాం అన్నారు. పిల్లల్లో ప్రతి ఒక్కరూ తమ సొంత సామర్థ్యాలకు తగినట్లుగా కొత్త విషయాలు నేర్చుకుంటూ, కనుక్కొంటూ అన్నీ నేర్చుకునేందుకు వారిని ప్రోత్సహిస్తాం. పిల్లల్లో సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు, బాగా ఆలోచించే శక్తిని మెరుగుపరుస్తాం. పిల్లలకు అత్యవసరమైన అభ్యసన నైపుణ్యాలు, సృజనాత్మకత, ఉత్సుకత, ఊహాశక్తి లాంటివి కలిగిస్తూ..అదే సమయంలో వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, స్వతంత్రంగా ఉండేలా చూస్తాం. ప్రతి చిన్నారికి ప్రత్యేకమైన నేర్చుకునే శైలి ఉంటుంది. అందుకే మేము పిల్లల కేంద్రంగా ఉండే విద్యా విధానాన్ని అనుసరిస్తూ, ప్రతి చిన్నారి మర్యాదగా, విలువలతో, సవాలుగా భావించేలా పాఠశాల వాతావరణాన్ని రూపొందించాం. మా పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వరకు పిల్లలకు శిక్షణ అందుబాటులో వుందని తెలిపారు. కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగీర్ ప్రధాన కార్యదర్శి వి. రాముడు యాదవ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో మంచి ప్రీస్కూల్ అవసరం ఉంది,, సరైన సమయంలో లిటిల్ బ్లూమ్స్ రావడం వల్ల ఈ ప్రాంత వాసుల పిల్లలకు మంచి నేర్చుకునే వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ రోజుల్లో పిల్లలకు చదువు బాగానే వస్తున్నా విలువలు కూడా నేర్పించాలని, పెద్దల పట్ల గౌరవం, సమాజానికి ఏం చేయాలన్న విషయాలు కూడా నేర్పాలని సూచించారు. అలాగే పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని, అప్పుడే వాళ్లు పై తరగతులకు వెళ్లాక త్వరగా నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతారని అన్నారు.

# మౌనశ్రీకి 'పల్లా' కవితా పురస్కారం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఈనెల 13న ప్రొద్దుటూరులో ప్రముఖ సినీగీత రచయిత, కవి మౌనశ్రీ మల్లిక్ యువసాహితీ వేదికపై పల్లానరసింహులు జాతీయ కవితాపురస్కారాన్ని అందుకోనున్నారు. ఈమేరకు మౌనశ్రీ ఓ పత్రికాప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.మంటల స్నానం –అనే కవితాసంపుటి కి రూ.7500 నగదు పురస్కారాన్ని సంస్థ నుండి అందుకోనున్నారు మౌనశ్రీ.డా.కొమ్మిశెట్టి మోహన్, యువసాహితీ అధ్యక్షులు డా.పల్లా కృష్ణ,సీవీసురేష్,కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, డీకే చదువుల బాబు తదితరులు పురస్కార సభలో అతిథులుగా పాల్గొంటున్నారని మౌనశ్రీ పేర్కొన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లో కమల ప్రసన్న నగర్ కాలనీలో రూ. 25 లక్షల వ్యయంతో జరుగుతున్న సిసి రోడ్ పనులను కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పర్యవేక్షించారు. సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి రంగారావు మాట్లాడుతూ సిసి రోడ్డు పనుల నాణ్యతను ప్రమాణాలతో, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ నిఖిల్ , వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి ,కాలనీ ప్రెసిడెంట్ శేఖర్ ,రాము ,బండప్ప తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ సర్కిల్ కి చెందిన 320 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను బుధవారం మల్లాపూర్ వీఎన్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డకు ప్రభుత్వం అందజేస్తున్న పెళ్ళి కానుక అన్నారు. ఈ పథకం చాలా మంచి పథకం అని, అర్హులైన వారు సద్వినియోగం చేసు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వాణిరెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, శాంతిసాయిజెన్ శేఖర్, ప్రభుదాస్, బన్నాల గీత ప్రవీణ్, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE ? Addl JUNIOR CIVIL JUDGE:MEDCHAL MALKAJGIRI DISTRICT: At: L.B NAGAR
O.S No. 197 OF 2025

Between:
1. Sri.Dumbala Sridhar Reddy S/o Late Dumbala Kondal Reddy,Aged about: 49 years, Occu: Business,R/o H.No. 2-24-103/6/B,Laxminarayana colony,IDA Uppal (Vi &M),Medchal-Malkajgiri district, Telagngana-5000039. 2. Smt. Dareddy Shobha Reddy D/o Late Dumbala Kondal Reddy Aged about: 61 years, Occu: Business,R/o H.No. 6-1-284,Hill Colony Vanasthalli,Uppal (Vi &M),Medchal-Malkajgiri district,Telagngana-5000039. 3. Smt. Ravi Hemalatha D/o Late Dumbala Kondala Reddy Aged about:59, Occu:House Hold, R/o H.No.2-45, Nandanavanam, Bhonagir Mandalam, Nandanam Village,Nalgonda district-508285 4. Smt. Pullagurlla Sukanya Reddy D/o Late Dumbala Kondal Reddy W/o Sai Reddy, Aged about: 57, Occu:House Hold, R/o H.No.2-3-146, Road No.2, Behind RTA office, Adharsh nagar colony, Nagole, Uppal Mandal, Medchal Malkajgiri District, 5.Smt. Sudharani Dumbala @ Kalluri D/o Late D. Kondal ReddyW/o Kalluri Srinivas Reddy, Aged about:50 Occu: House Hold,R/o H.No.2-9,Venkatapur, M. Thurkapally, Nalgonda district-508 116 ...Plaintiffs
AND
1. The Tahsildar Uppal Mandal, Medchal Malkajgiri District.
2. All Concerned ...Defendants

Please take notice that the above named Plaintiffs have filed the above suit against you i.e Defendant No.2 for Declaration and to declare the plaintiffs as the legal heirs of Late Dumbala Kondal Reddy and to whose plaint schedule property and the same is pending before the above said Hon'ble court and matter is posted to 28-07-2025 at 10:30 A.M for your appearance and counter without fail otherwise matter would be decided as per law. Hence this notice.

"By order of the Hon'ble court"
Sd/- Raja Rao Algunoori -Advocate,
Office Address: H.No.2-4-757 near Telangana Grameena Bank, New Nagole, RangareddyDistrict-500102,
cell:6304403398

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM I ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICT : AT: L.B.NAGAR
O.S.No. 506 OF 2025

BETWEEN:
1. Dara Eshwaramma 2. Dara Raghavender 3. Dara Raju 4. Dara Ram Kumar ..Plaintiffs
AND
The Tahsildar, Balapur Mandal Ranga Reddy District & All concerned .. Defendants
To
All concerned .. Defendant No.2

Whereas the above named Plaintiffs filed the above suit against you for declaration has legal heirs of Late D.Sadanandu @ Sadanandam all that the part and parcel of Plot No. 418, admeasuring 267 Sq.yds., or 223.23 Sq.mts., Sy. Nos. 98,99, 100, 101 & 102 situated at Almasguda Village, Balapur Mandal (earlier Saroornagar Mandal), Badangpet Municipal Corporation, Ranga Reddy District. The same is stand posted on 01-08-2025 for your appearance at 10-30 A.M before this Hon'ble Court, either in person or through an advocate duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// BY ORDER OF THE COURT//
M/s.K.SRINIVASA REDDY
M.DEEPIKA REDDY, Advocates
Flat No.401, Tulip Siri,
16-2-751/55/21,GA-2,
SBH Colonies, Gaddiannaram
Hyderabad-500060
Counsel for the Plaintiffs

# మాకు జీవనాధారం లేకుండా చేశారు..




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సికింద్రాబాద్ కోర్టు వద్ద ఫుట్ పాత్ పై ఎన్నో సంవత్సరాల నుండి స్టాంప్ వెండర్స్ గా, టైపిస్టు లుగా జీవనం సాగిస్తున్న బాధితులు బుధవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని

- మా కుటుంబాలను ఆదుకోవాలి
- స్టాంప్ వెండర్స్, టైపిస్టు లు ఆందోళన
- సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన
- మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

శ్రీనివాస్ యాదవ్ ను కలిశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కోర్టు వద్ద ఫుట్ పాత్ లపై పని చేసికుంటూ జీవనం సాగిస్తున్నామని, కానీ తమను నిర్దాక్షిణ్యంగా ఫుట్ పాత్ లపై నుండి ఖాళీ చేయించారని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జిహెచ్ఎంసి , ట్రాఫిక్ పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. వారి జీవనాధారం లేకుండా చేస్తే వారి కుటుంబాలు వీధిన పడతాయని, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. అధైర్య పడొద్దని, తాను సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ప్రసాద్, కృష్ణ, ఉమా లక్ష్మి, క్రాంతి వనిత, భాను తదితరులు ఉన్నారు.

# జగ్గారెడ్డిని కలసిన డాక్టర్ రవిశేఖరరెడ్డి



అల్లాపూర్, మేజర్న్యూస్ : హైదరాబాద్ జిల్లా నూతన ఇంచార్జ్ గా నియమితులైన జగ్గారెడ్డి ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి , గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధాన కార్యదర్శి. డాక్టర్ పి.వి. రవి శేఖర్ రెడ్డి , బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భముగా జగ్గారెడ్డి డాక్టర్ రవి శేఖర్ రెడ్డి కి పలు సూచనలు చేశారు. పార్టీ అభివృద్ధి కి కృషి చెయ్యాలన్నారు.డాక్టర్ రవి శేఖర్ రెడ్డి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను, సేవా కార్యక్రమాలను సామాజిక మాధ్యమాలలో, సోషల్ మీడియా, పేపర్ లలో చూస్తున్నానని ఆయనను అభినందించారు. ఇలాగే కార్యక్రమాలను కొనసాగిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లి వారికి వివరించి,ఆ సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరుకునే విధంగా కృషి చెయ్యాలన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఎన్నికలప్పుడు వచ్చినా పార్టీ విజయానికి అందరూ కలసి కట్టుగా కృషి చేయాలన్నారు.

# వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ....

## లేబర్ కోడ్ బిల్లను రద్దు చేయాలని పెద్ద ఎత్తున నిరసన







మియాపూర్,మేజర్ న్యూస్ : వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టు బిల్లులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు , ఏ ఐ టి యు సి, ఏ ఐ యు సి టి సంఘాల ఆధ్వర్యంలో చందానగర్ మున్సిపల్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం నుండి వివిధ రంగాల కార్మికులను కలుపుతూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక బిల్లులను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రంగాలలో ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నీ సందర్భంగా వామపక్ష కార్మిక సంఘం నాయకులు కృష్ణ, చందు, శివాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని సమ్మెలో భాగంగా చందానగర్లో ర్యాలీ నిర్వహించినమని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకువస్తూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు స్వతంత్ర పోరాట కాలం నుండి కార్మికుల హక్కులను సాధించుకున్నారని వారు గుర్తు చేసుకున్నారు. సాధించిన కార్మిక హక్కులను కలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని వారు తెలిపారు. ఒకవైపు దేశంలో రోజుకి దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి దిగజారుతుంటే కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ కంపెనీల కోసం చట్టాలను మారుస్తూ కార్మికులను పూర్తిగా బానిసలుగా చేసే విధంగా విధానాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సైతం కార్మికులకు ఏమాత్రం సౌకర్యాలు కల్పించకపోగా కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొస్తూ పనిగంటలు పెంచుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం 10 గంటల విధానానికి 282 జీవో తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలిపారు. కార్మికులంతా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ వామపక్ష సంఘాల నాయకులు, సిఐటియు జిల్లా నాయకులు చల్లా శోభన్ గారు మరియు కార్మిక సంఘాల నాయకులు రాములు మురళి దశరథ నాయక్ నాగమణి శ్రీలత నీరజ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కె.డి నగర్ కాలనీలో పర్యటించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దేవరాయనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ వాసులతో కలిసి డివిజన్ బిఆర్ఎస్ ప్రసిడెంట్ కటికరెడ్డి అరవింద్‌రెడ్డి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంజూరు చేసిన భూగర్భ డ్రైనేజీ పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులతో పర్యవేక్షించారు. డిపిఎస్ స్కూల్ వెనుక ఉన్న పార్కులో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంజూరు చేసిన ఓపెన్‌జిమ్ పనులు ప్రారంభించాలని, లక్ష్మీనర్సింహ్మా స్వామి టెంపుల్ నుండి డిపిఎస్ స్కూల్ వరకు నూతన రోడ్డు నిర్మించాలని కాలనీ వాసులు కోరారు. త్వరలోనే సమస్యలన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాలనీ వాసులకు తెలిపారు. కాలనీ గౌరవాధ్యక్షులు టి. అమరేందర్‌రెడ్డి, సెక్రటరీ ఎన్. సుధాకర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహ్మాస్వామి టెంపుల్ చైర్మన్ ఆర్. సోమారెడ్డి, టెంపుల్ సెక్రటరీ ఎన్. జానకిరామారావు, టెంపుల్ కన్వీనర్ యం. వెంకటేశ్వర్‌రావు, కె. వెంకటరమణ, ఐ. జంగారెడ్డి, ఎ. తులసిరెడ్డి, జి. నారాయణరెడ్డి, కమలాకర్‌రావు, బి. రఘుపతిరెడ్డి, ఈ. వెంకట్‌రెడ్డి, హనుమాన్, కృపాకర్‌రెడ్డి, ఎ.వెంకట్‌రెడ్డి, బాలిరెడ్డి, శెట్టప్ప, మోహన్‌రెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్‌రావు, రంగారెడ్డి, అమర్‌నాద్, కటికరెడ్డి దేవేందర్‌రెడ్డి, వెంకటహరి, భాస్కర్‌గౌడ్, ప్రభుజీ, రమేష్‌బాబు, మురళీ, గిరిధర్, శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జునచారి తదితరులు పాల్గొన్నారు.

# దర్గా ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కె.యం. ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 128 చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్.యం.టి. కాలనీలో,

గౌసే ఆజం దస్తగిరి దర్గా గోడ కూలిపోగా, నూతన గోడను నిర్మించాలని దర్గా కమిటీ వారు నిర్ణయించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి బుధవారం దర్గా ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం హజరత్ జిందాషా మాదర్ దర్గాలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరత్ జిందాషా మాధర్ దర్గా అధ్యక్షులు మొహమ్మద్ ఖాదర్, మహ్మద్ రియాజ్, షేక్ బాబుమియా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, తెలంగాణ గౌస్ భాయ్, మహమ్మద్ రషీద్, మొహమ్మద్ షాకీర్, ముహమ్మద్ అన్సర్, మమ్మద్ వాజిద్, షేక్ చాంద్, షేక్ తాజ్, అలీ షేక్ అలీ, షేక్ జహంగీర్, ముంతాజ్ మహమ్మద్ బాబు జానీ, షేక్ ఖాదీర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కృష్ణకాంత్ పార్కు సాయిబాబా ఆలయంలో

# గురు పూర్ణిమ మహోత్సవం



వెంగళరావునగర్, మేజర్న్యూస్: వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని కృష్ణకాంత్ పార్కు పక్కనున్న శ్రీ షిరిడీ సాయి ద్వారకామాయి ట్రస్ట్ వారి సాయిబాబా ఆలయంలో గురువారం గురుపూర్ణిమ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు ఆలయ ట్రస్టీలు ఉత్సవ వివరాలు తెలియజేశారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 6 గంటలకు కాకడ హారతితో ప్రారంభమయ్యే పూజాది కార్యక్రమాలు రాత్రి 10 గంటలకు శేజ్ ఆరతితో ముగుస్తాయని వారు వివరించారు. దీంతోపాటు మధ్యాహ్నం 12:30 గంటలకు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# బ్రాహ్మణుల సేవలో 'సనాతన'!



ముషీరాబాద్,మేజర్న్యూస్ఃసనాతన ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ బ్రాహ్మణ వివాహపరచయవేదికలను తరచూ నిర్వహిస్తున్నామని కన్వీనర్లు -సరిపల్లి లక్ష్మీమోహన్,శ్రీనివాస్ పీసపాటి,ఎంఎస్ఎన్మూర్తి,శిరీషపుల్లె,సంగరామకృష్ణ,గౌతం వలివేటి,సర్వేపల్లి బాలసుబ్రహ్మణ్యం,శరణ్ కాశ్యప్ ఓ ప్రకటనలో తెలిపారు.నేడు వివాహాలు నిర్ణయం కావాలంటే నగరంలో పెద్ద సమస్యగా పరిణమించిందని ,పరిష్కారం కోసమే ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.9347409515/95504 45590 వివరాలకోసం సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

# త్వరలోనే బైరామల్ గూడ చెరువు కబ్జా చెర నుండి విముక్తి

- బైరామల్ గూడ చెరువు పరిస్థితిని సమీక్షించిన హైడ్రా కమిషనర్ రంగనాథన్
- స్థానిక ఎమ్మెల్యే అండదండలతో దర్జాగా ఎల్బీనగర్ నియోజకవర్గం లో చెరువుల కబ్జా - మల్‌రెడ్డి రాంరెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బైరామల్ గూడ చెరువు కబ్జాకు సంబంధించి రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హైడ్రా కమీషనర్ రంగనాథన్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన హైడ్రా కమీషనర్ రంగనాథన్ తన అధికార బృందంతో కలిసి చెరువును పరిశీలించి కబ్జా అయిన స్థలాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరలో ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. చెరువు పరిసరాల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను త్వరితగతిన తొలగించేందుకు చర్యలు చేపడతామని, ఇందుకు సంబంధించి అన్ని శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మరొకసారి ఎల్బీనగర్ లో పర్యటించి అన్ని చెరువులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు.బైరామల్ గూడ చెరువు కబ్జా గురించి గతంలో రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు తీవ్రంగా స్పందించడం జరిగిందని మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు.బైరామల్ గూడ చెరువును ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తన అనుచరులు కబ్జా చేయడం వల్లనే హస్తినాపుర డివిజన్ రెడ్డి కాలనీ తో పాటు 150 కాలనీల నుండి వచ్చే వరద నీరు వివిధ కాలనీలలోని ఇండ్లకు చేరుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అండదండలతో చాపల చెరువు, బైరామల్ గూడ చెరువులతో పాటు ఎల్బీనగర్ లోని ఇంకా కొన్ని చెరువులు కబ్జా చేసి, ప్లాట్లు చేసి అమ్ముకున్నారని మల్‌రెడ్డి రాంరెడ్డి ఆరోపించారు. ఎల్బీనగర్ లోని చెరువులను పరిరక్షించడానికి అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టి, పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు విజ్ఞప్తి చేశారు.

## కల్తీ కల్లు తాగి నిమ్స్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఆరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి చరణ్ కాలనీ లో కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురై రాందేవ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వెంటనే బాధితులను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరామర్శించి, మెరుగైన వైద్య సహాయం అందించాలని డాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు అని అన్నారు. కల్తీ కల్లు ఘటన జరగడం చాలా బాధాకరం అని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారు ఎంతటి వారైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటన పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటానాని, ఎవరు అధైర్య పడకూడదని ,ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు అలసత్వం వీడి ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని, పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు. బాధితులంతా హైదర్




నగర్, ఎల్లమ్మబండ, తదితర ప్రాంతాల్లో కల్తీ కల్లు సేవించటం వల్ల అనారోగ్యానికి గురైనట్లు గుర్తించారు. కల్తీ కల్లు వ్యవహారం అవ్వటంతో ప్రోహివిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు దర్యాప్తు చేపడుతున్నారు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోబ్ , నాయకులు జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, కిషన్, పురెందర్ రెడ్డి, ఎల్లం నాయుడు, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలి

### చెక్‌ల పంపిణీ కార్యక్రమంలో.. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్





కాప్రా, మేజర్ న్యూస్:బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సూచిం చారు. బుధవారం హబ్సి గూడ ఎన్ జీ ఆర్ ఐ ఆంజ నేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొని బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ దేవాలయా లకు మంజూరు చేసినచెక్కులను ఆయన, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బోనాల జాతర అన్నారు. ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనాల ఉత్సవాల సమయం లో ఆర్థిక సహాయం అందజే స్తుందన్నారు. ఈ కార్యక్రమం లో చర్లపల్లి డివిజన్ ప్రెసిడెం ట్ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నరెడ్ల నీరజ, దేవాలయాలు కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం - కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిట ఒక వరం లాంటిదని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కర్మన్ ఘాట్ కు చెందిన శరత్ ,శాతవాహన నగర్ కు చెందిన రమేష్ , చింతలకుంట కు చెందిన లలిత్ చౌదరి లు అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం కార్పోరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డిని కలిశారు. ఈ మేరకు ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. ఆయన కృషి ఫలితంగా మంజూరైన చెక్కులను బుధవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి నిర్విఘ్నంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో మౌలాలిలో అభివృద్ధి పనులు : కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సహకారంతో మం జూరైన నిధులతో అభివృద్ధి పనులు చేప డుతున్నానని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ తెలిపారు. బుధవారం ఆమె మౌలాలి డివిజన్ పరిధి లోని లక్ష్మీ నగర్ కాలనీలో రూ 28 లక్షల జిహెచ్ఎంసి నిధులతో నూతనంగా చేపడు తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, జీహె చ్ఎంసీ అధికారులు సహకారంతో మౌలాలి డివిజన్ లోని అన్ని కాలనీలు, మురికి వాడ లను సమగ్రాభివృద్ధి చేస్తున్నానని చెప్పారు. సమస్యల తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమం లో ఒక్కొక్క కాలనీని అంచలంచెలుగా అభి వృద్ధి చేసుకుంటూ వస్తున్నానని, ఇంకా నేటి కీ మిగిలిపోయిన పనులకు కూడా అవసర మైన నిధులను తీసుకుని వచ్చి, త్వరలోనే వాటిని కూడా పూర్తి చేయిస్తానని ఆమె హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్ అయిన ప్పటినుంచి ఈ నాలుగున్నర సంవత్సరాలు గా గతంలో ఎవ్వరూ తీసుకురానన్ని నిధు లు తీసుకొచ్చి మౌలాలి డివిజన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ సందర్భంగా తన హయంలో జరిగిన అభివృ ద్ధి పనులను కార్పొరేటర్ సునీత శేఖర్ యా దవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ కాలనీ మాజీ ప్రెసి డెంట్ వగ్గు మురళీ, వగ్గు చంద్రశేఖర్, శ్రీనివాస్ గుప్తా, విజయ్ గౌడ్, శేషాద్రి,జహంగీర్, మహేష్, అరవింద్, అఖిల్ సింగ్, కిరణ్, రేఖ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల భూముల రక్షణకు హైడ్రావంటి వ్యవస్థ ఉండాలి

- ఈవో రమాదేవి పై దాడి ఖండన -సంఘీభావంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన -దేవాదాయ అర్చక, ఉద్యోగ జేఏసీ నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేవాలయాల భూముల రక్షణకు హైడ్రా వంటి పటిష్టమైన సంస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసి దానికి చట్టబద్ధహక్కులు కల్పించాలని దేవాదాయ అర్చక ,ఉద్యోగ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీరాముల వారి ఆలయ ఈవో రమాదేవి పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ మేరకు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి బొగ్గులకుంటలోని ఎండోమెంట్ కార్యాలయం వద్ద వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ దుర్ఘటన కేవలం భద్రాచలం రాములవారి భూముల సమస్య కాదని ,రాష్ట్రం అంతటా దేవాలయాల భూములు అన్యాక్రమణకు గురవుతున్నాయన్నారు. వీటి రక్షణకు హైడ్రావంటి పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేసి కాపాడాలని కోరారు. దీనికోసం రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అత్యంత ప్రాధాన్యతమైన చర్చ జరపాలని జేఏసీ తరపున వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈవో పై జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో అర్చకులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి వారి సంఘీభావ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ ,కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర శర్మ, ఉద్యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ గుమ్మడిదల, ఉద్యోగ సంఘం అధ్యక్షుడు కాందూరి కృష్ణమాచార్యులు, నేతలు చింత పట్ల బద్రీనాథ్ చార్యులు, ప్రసాద్ ఆచార్యులు, రిపంజై శర్మ, బండారి జగపతి , మిక్కిలినేని సురేష్, చక్రధరాచార్యులు, కరణం మహేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నాగరిగారి ప్రీతమ్



కాప్రా, మేజర్ న్యూస్ : ఏడాది వార్షికోత్సవ వేడుక ఘనంగా జరిగింది. మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు పత్తీ కుమార్, హైదరాబాద్ జిల్లా యస్సీ సెల్ అద్యక్షులు సుదేష్ కుమార్ అద్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ కాంగ్రెస్ నాయకులు బుగ్గ మైసయ్య, పులిగిల్ల బాలయ్య, చిరుమర్తి రాజు, గంధం రాజశేఖర్, శివ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
10 జూలై 2025

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా కలిసి విజయవంతం చేశారు. సుందరయ్య పార్క్ నుంచి భారీ ఎత్తున అన్ని యూనియన్ నాయకులు కార్మికులు, మహిళలలు, అధిక సంఖ్యలో పాల్గొని ఇంద్ర పార్క్ వరకు ర్యాలీలో బిఆర్ టియు కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ .. కార్మికులకు ఎలాంటి నష్టం జరిగిన సహించేది లేదని అన్నారు. నిత్యం కార్మికులకు కావలసిన అన్ని వసతులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులను మోసం చేయడానికి కొత్త కోడ్లను తీసుకొస్తుందని వెంటనే కేంద్రం స్పందించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో కార్మికుల మంత్ర కలిసి ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేపడతామని తెలిపారు...ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు, జీడిమెట్ల కస్టర్ కమిటీ, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా : రామదాసు గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ చెందిన పి. రామదాసు గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామదాసు గౌడ్ మాట్లా డుతూ...కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న నాకు టీపీసీసీ గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోసంగా ఉందన్నారు. నాకు ఈ పదవి రావటానికి కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసీసీ అధ్యక్షులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్ కు శ్రమశక్తి అవార్డు ప్రదానం ..

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ ,: రాష్ట్రవ్యాప్తంగా నిత్యం వేలాది వివాహాలను కుదిరిస్తున్న మ్యారేజ్ బ్యూరోలను ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలంగాణ శాసనసభ్యులు ముఠాగోపాల్ అన్నారు. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవం సావినేర్ ఆవిష్కరణ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. సామాజిక బాధ్యతతో మ్యారేజ్ బ్యూరోల నిర్వాహకులు పనిచేయాలని ముఠా గోపాల్ సూచించారు. బాగలింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మెయిన్ హాల్లో తెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ 2025 గాను తెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ రూపు కల్పన చేసిన ఫౌండర్ మరియు రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు ముఠాగోపాల్ 14 ఏప్రిల్ 2021న తెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ప్రారంభోత్సవం చేశారని, సందర్భంగా మళ్లీ ముఠాగోపాల్ రావడం చాలా సంతోషమని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ప్రముఖ సంఘ సేవకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబిసి శాఖ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు కాశ మోని శ్యామ్ రావు ముదిరాజ్ కు ఈ ఏడాది శ్రమశక్తి అవార్డు 20 25 ను ఈ సందర్భంగా ముఠాగోపాల్ జ్ఞాపిక, పూలమాల,శాలువా మరియు ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్యామ్ రావు ముదిరాజ్



మాట్లాడుతూ, ఈ అవార్డు ద్వారా నాపై మరింత భారం,బాధ్యత పెరిగిందని అన్నారు. సంస్థకు అభివృద్ధికి తానిప్పుడూ ముందుంటానని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యూనియన్ ముద్దపురం మధుసూదన్ గౌడ్ తెలంగాణ అన్ని జిల్లాల నుండి మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు.ఈ సందర్భంగా వివిధ పార్టీల రాజకీయ నాయకులు, యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాలు నాయకులు కాశమని శ్యామ్ రావు ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## రసాయన శాస్త్రంలో చింతా శ్రీనివాసరెడ్డికి పీహెచ్‌డి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి చింతా శ్రీనివాసరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. ఆర్పీ – ఎచ్పిఎల్సి ద్వారా ఫార్మాస్యూటిక్ డోసేజ్ ఫారమ్ ల అభివృద్ధి, ధ్రువీకరణను సూచించే విశ్లేషణాత్మక పద్ధతి స్థిరత్వంబీ క్యూబిడి టెక్నిక్ ద్వారా దృఢత్వం యొక్క అధ్యయనంచేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం పూర్వ



అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ కుమార్ కటారి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ శ్రీనివాసరెడ్డి అధ్యయనం తక్కువ డోస్ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ల కోసం ఖచ్చితమైన, బలమైన, స్థిరత్వాన్ని సూచించే పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టింది.అంతర్జాతీయ ఐసీహెచ్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఫార్మాస్యూటికల్ విశ్లేషణలో ఖచ్చితత్వం, నాణ్యత హామీని పెంపొందించడానికి డాక్టర్ రెడ్డి అధ్యయనం గణనీయంగా దోహదపడుతుంది.ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఆయేషా బేగం,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కల్తీ కల్లు తాగడం వల్ల అస్వస్థతతో చికిత్స పొందుతున్న సత్యనారాయణ ను పరామర్శించిన : ప్రేమ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురై రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యనారాయణను జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పరామర్శించి హాస్పిటల్ సీఈవో యోబు ను కలిసి పరిస్థితులను తెలుసుకున్నారు.12 మంది కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతతొ తమ హాస్పిటల్ కి వచ్చారని వారిలో 11 మందిని నిమ్స్ హాస్పిటల్ కి తరలించామని ఒకరికి వైద్యం చేస్తున్నామని వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు యోబు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం చేయాలని కోరారు. కూకట్‌పల్లి, శేర్లింగంపల్లి నియోజకవర్గంలో కల్తీకల్లు ,గంజాయి యొక్క ప్రభావం పేద ప్రజల పై, యువతపై అధికంగా ఉందని పేర్కొన్నారు. ఆప్కారి వ్యవస్థ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అక్రమంగా కల్తీ కల్లు, మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారికి ఎటువంటి రాజకీయ అండ ఉన్నా వారి పై కఠిన చర్య తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలపై నిఘా ఉంచుకోవాలని అన్నారు. కల్తీ కల్లు అమ్మిన వారిని పోలీసు అధికారులు వెంటనే అరెస్టు చెయ్యాలని కల్లు దుకాణాలను వెంటనే సీజ్ చేయాలని ఎటువంటి రాజకీయ వత్తిడిలతో దోషులను వదిలేస్తే జనసేన పార్టీ ఉపేక్షించదని అన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్ ,కలిగినీడి ప్రసాద్ పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు తాగి అస్వస్థత గురైన వారిని నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి మేజర్ న్యూస్, కల్తీ కల్లు తాగి అస్వస్థత గురైన వారిని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న

కూకట్ పల్లి నియో జకవర్గ శాసనసభ్యుల మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు హైదర్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు సింగం శ్రీకాంత్, వెంకటేష్ యాదవ్ ,షేక్ షరీఫ్ , ఎండి కలీం తో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బాధితులని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన నిమ్స్ వైద్యులతో మాట్లాడగా ఐసీయూలో పరిస్థితి నిలకడగా ఉందన్నారు . అనంతరం మాధవరం రంగారావు మాట్లాడుతూ కేవలం మెరుగైన వైద్యం మాత్రమే కాదు బాధిత కుటుంబాలకి చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఇందుకు కారణమైనటువంటి వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇంట్లోనే మరణించిన హైదర్ నగర్ స్వరూప కూడా ఒకరని ఆయన తెలియజేశారు.

## కార్మిక సంఘాల దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం : కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

కాప్రా, మేజర్ న్యూస్:కార్మిక సంఘాలు బుధవారం తల పెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతమైందని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. పిలుపునిచ్చారు. బుధవారం సమ్మె సందర్భంగా ఈసీఐఎల్ లోని జీహెచ్ఎంసీ కార్యాల యం వద్ద కాప్రా మున్సిపల్ కార్మికుల జాక్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సమ్మెకు అఖిల భారత యువజన సమాఖ్యగా సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెకు నాచారం, హెచ్ బీ కాలనీ, మల్లాపూర్, చర్లపల్లి కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ..

కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగా యన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించారన్నారు. నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, రూ.26,000 కనీస వేతనం, 8 గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆశా, అంగన్ వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరి కొన్ని డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా మున్సిపల్ కార్మికుల జాక్



నాయకుల మిరియాల సాయిలు, జాన్, శివయ్య, అరవింద్,సాలయ్య, జంగయ్య,మధు,కుమార్,సుదర్శన్,సాయి,ఆంజనేయులు,మోహన్, నర్సింహా, నర్సయ్య, సాలయ్య, లక్ష్మణ్, విజయ్, మహేష్,అనీల్,నాగమణి,మణెమ్మ, లక్షమ్మ,బాలమణి, విజయలక్ష్మి,ఉప్పలమ్మ, సునీత, పుష్పలత తో పాటు 30 మంది కార్మికులు పాల్గొన్నారు.

# మహా ర్యాలీ...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, టియుసియు, ఐఎఫ్టియు, బిఆర్టియు, టిఎన్టియుసి, ఎఐయుసిటిసిల, ఎస్కెఎం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరా పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర కార్మిక సంఘాలతో పాటు వాటిని అన్ని అనుబంధ సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చ, వ్యవసాయ కార్మిక సంఘాలు, సిపిఐ, సిపిఐ(ఎం)తో పాటు వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్, ప్రధానకార్యదర్శి ఎస్. బాలరాజ్ , ఉపప్రధానకార్యదర్శి ఎం.నరసింహా, కార్యదర్శి బి. వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధానకార్యదర్శి పశ్యపద్మ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కె.కాంతయ్య, సిపిఐ హైదరాబాద్ నగర సమితి సహాయ కార్యదర్శి కపతం యాదగిరి, సిఐయుటి నాయకులు సాయిబాబా, పాలడుగు భాస్కర్, టియుసియు నాయకురాలు ఎస్.ఎల్.పద్మ, బిఆర్టియు నాయకులు రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక లోకం ఎన్నికల వేళా రాజకీయ పరిణితి చూపితే అధికారం ఎర్ర జెండాలదే : కూనం నేని సాంబశివరావు

ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ యావత్తూ కార్మిక వర్గ వ్యతి రేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో 35 కోట్లమంది భాగస్వామ్యమై విజయవంతం చేశారని తెలిపారు.సమస్యలు వచ్చినప్పుడు కార్మికులు రోడ్లకు పైకి రావడమే కాదు..ఎన్నికలప్పుడు రాజకీయ పరిణితి చూపి రాజకీయ నిర్ణయం చేయాల్సిన సమయంలో మన పాత్ర ఎక్కడ ఉందని ఆలోచన చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సరైన ఆలోచన చేస్తే గద్దే మీద ఎర్రజెండ పార్టీలు ఉంటాయని, బుర్జువా పార్టీలు ఇంటి బాట పడుతాయని సూచించారు. లేకపోతే దేశం మెత్తంప్రైవేట్ పరం అవుతుందని హెచ్చరించారు. ఇప్పటికే సగానికి పైగా ప్రైవేట్ రంగ సంస్థలకు అప్పజెప్పగా, ఉన్న వాటిలోను పైకి మాత్రమే ప్రభుత్వ రంగ సంస్థలన్న బోర్డు కనిపిస్తుంది తప్ప వాటిలో పనిచేసేవారంతా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులే అధికమని తెలిపారు. మేడే స్ఫూర్తితో బ్రిటిషు కాలంలోనే పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఇప్పుడు బిజెపి ప్రభుత్వం10 గంటలకు పెంచింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రధానమంత్రి మోదీ బూట్లలో అడుగులు వేస్తూ 10 గంటల విధానాన్ని అమలు చేస్తూ జిఓ జారీ చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వంసింగరేణి, ఆర్టిసిని, కేంద్ర ప్రభుత్వం రైల్వే, బ్యాకింగ్, ఇన్సురెన్స్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలే కాకుండా చివరికి రక్షణ రంగాన్ని సైతం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి కేవలం పరిపాలన రంగాన్ని మాత్రం వారి చేతుల్లో పెట్టుకున్నరన్నారు. అమెరికాలోఇటీవల ట్రంప్ను గెలిపించిన ఎలాన్ మాస్క్ అనే వ్యక్తి.. ఇప్పుడు ట్రంప్ పరిపాలనకు పనికి రావు, ఇక తనే పరిపాలన చేస్తానన్ని ప్రకటించడాన్ని గుర్తు చేశారు. . ఈ దేశంలో సైతం కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న ఆదానీ, అంబనీలు సైతం మోదీ నీ పరిపాలన చాలు ఇక మేం చూసుకుంటామని ప్రకటించినా ఆశ్చర్య పోవాల్సిన పని లేదని కూనంనేని పేర్కొన్నారు. అందుకే ఈ సమ్మెకు అన్ని వామపక్ష పార్టీలన్ని సంపూర్ణంగా మద్దతు ఇచ్చాయని తెలిపారు.

ఈ సమ్మె మోదీకి ఓ హెచ్చరిక : పశ్యపద్మ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడతూ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తే సహించబోమంటే దేశ వ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు, కర్షకులు, నిరుపేద ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రధాని మోదీ హెచ్చరికలు చేశారన్నారు. ఈ హెచ్చరికలను పట్టించుకోకపోతే వచ్చే ఎన్నికల్లో పాలకులకు తగిన గుణ పాఠం తప్పదని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్కు బానిసగా మారిన ప్రధాన నరేంద్ర మోదీ అదే తరహాలో 44 కార్మిక చట్టాను మార్చి 4 కోడ్ల రూపంలో మార్చి కార్మికలను బానిసలుగా చేసేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే 4 లేబర్ కోడ్లను రద్దు చేయడంతో పాటు పంటలకు గ్యారంటీ చట్టం, రైతుల రుణమాఫీ చట్టంచేయాలని, విద్యుత్ సవరణ చట్టం వెనక్కి తీసుకోవాలని పశ్యపద్మ డిమాండ్ చేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిం చాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. బుధవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికానగర్ లో రూ 30 లక్షలతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన,అధికారులతో కలిసి పరిశీలించారు. రిస్టోరేషన్ పనులలో డిసైల టింగ్ కోసం పెట్టిన ఇనుప గ్రిల్స్ లలో నాణ్య త పాటించాలని కార్పొరేటర్, అధికారులకు సూచించారు. రోడ్డు వేసిన తర్వాత సైతం డిసైలటింగ్ పనులను చేపట్టి నాలా నాణ్యత పాటించాలని కోరారు. అదే విధంగా భ్రమ రాంబికా నగర్ పార్క్ వద్ద ఇంకుడు గుంత పనులను చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఇ నవీన్, రమేష్, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్, వేణు గోపాల్ యాదవ్, కృష్ణగౌడ్, అనిల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కథక్ ఎక్సెండెంట్ రాజేంద్ర గంగానికి యాదాద్రి ఎక్సలెన్స్ అవార్డు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కథక్ ఎక్సెండెంట్ రాజేంద్ర గంగానికి యాదాద్రి ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. అలాగే ఆంధ్ర నాట్య ఎక్స్పోనెంట్, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, డాక్టర్ కళా కృష్ణ, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఉమామ హేశ్వరి దంపతులను యాదాద్రి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు వరించింది. కళాకృతి నృత్యాలయ ఆధ్వర్యంలో ఈ నెల 17, 18, తేదీల్లో రవీంద్ర భారతిలో యాదాద్రి ఆల్ ఇండియా డ్యాన్స్ ఫెస్టివల్ - 2025లో వీటిని ప్రదానం చేస్తారని కళాకృతి నృత్యాలయ డైరెక్టర్ ఎం.భారతి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలుగు వర్సిటీ వీసీ నిత్యానందరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి వీ.ఎన్. విష్ణు, ఆర్ అండ్ డీ చీఫ్ ఇంజినీర్ మీలా యాగయ్య, కల్చరల్ సెక్రెటరీ జయేష్ రంజన్, నందిని మల్లు, మనుకొరుల్లా, డాక్టర్ బిషజిత్ చౌబే, డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి హాజరవుతారని వెల్లడించారు.

# 2025లో ఛావా సినిమాకు అగ్రస్థానం కూలీపై అభిమానుల భారీ ఆశలు

మాదాపూర్ మెజర్ న్యూస్ : 2025లో ఇప్పటివరకు విడుదలైన భారతీయ సినిమాలపై ఐఎండిబి వెల్లడించిన తాజా జాబితాలో ఛావా సినిమా అత్యధిక ప్రాచుర్యం పొందిన చిత్రంగా నిలిచింది ఇది విక్కీ కౌషల్ రష్మిక మందన అక్షయ్ ఖన్నా ప్రధాన పాత్రల్లో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం అభిమానుల మద్దతు వల్ల ఈ గుర్తింపు ప్రత్యేకమని దర్శకుడు తెలిపారు ఈ చిత్రం నిజమైన చారిత్రక నేపథ్యంతో తెరకెక్కి ప్రేక్షకులను ఆకట్టుకుంది అలాగే జులై నుండి డిసెంబరు వరకు విడుదల కాబోయే సినిమాలలో కూలీ సినిమాకు ఎక్కువగానే ఎదురుచూపులు ఉన్నాయి లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో రజనీకాంత్ సత్యరాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా 38 ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి నటించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది అభిమానుల ఆశలు అందుకునే విధంగా ఈ సినిమా ఉంటుందని దర్శకుడు ఆశాభావం వ్యక్తం చేశారు 2025లో ఇప్పటివరకు వచ్చిన అత్యంత ప్రాచుర్యం పొందిన సినిమాల జాబితాలో ఛావా డ్రాగన్ దేవ రైడ్ 2 రెట్రో ది డిప్లొమాట్ ఎల్2 ఎంపురాన్ సితారే జమీన్ పర్ కేసరి ఛాప్టర్ 2 విడాముయార్చి సినిమాలు ఉన్నాయి వీటిలో హిందీ సినిమాలు ఆరు తమిళ సినిమాలు మూడు మళయాళం సినిమా ఒకటి ఉండటం గమనార్హం అలాగే జులై నుంచి డిసెంబరు మధ్యలో విడుదల కానున్న అత్యంత ఎదురుచూడబడుతున్న సినిమాల జాబితాలో కూలీ వార్ 2 ది రాజా సాబ్ ఆంఖో కి గుస్తాఖియా సైయారా భాగి 4 సన్ ఆఫ్ సర్దార్ 2 హృదయపూర్వం మహావతార్ నరసింహ ఆల్ఫా సినిమాలు ఉన్నాయి ఇందులో మహావతార్ నరసింహ ఐదు భాషల్లో రిలీజ్ కానుండటం విశేషం ఈ రెండు జాబితాలలో కూడా మోహన్ లాల్ అజయ్ దేవగన్ పూజా హెగ్డే కనిపిస్తున్నారు ఎల్2 ఎంపురాన్ లో మోహన్ లాల్ ప్రధాన పాత్ర పోషించగా హృద య పూర్వం లో కూడా కనిపిం చనున్నాడు పూజా హెగ్డే దేవ రెట్రో కూలీ సినిమాలలో నటిస్తోంది అజయ్ దేవగన్ రైడ్ 2 సన్ ఆఫ్ సర్దార్ 2 చిత్రాల్లో కనిపించనున్నాడు జులైలో సైయారా ఆంఖో కి గుస్తాఖియా సినిమాలు విడుదలకు సిద్ధమ వుతున్నాయి వీటితో పాటు అహాన్ పాండే షనాయా కపూర్ లు బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు మొత్తం మీద 2025 రెండో అర్ధంలో పెద్ద సినిమాలే రిలీజ్ కానుండటంతో భారతీయ సినీ రంగం మరింత బిజీగా మారనుంది ప్రేక్షకులు వీటిని ఎంచుకోవడంలో ఐఎండిబి లాంటి వెబ్సైట్లు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి.




# స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలి : కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాలలో భాగంగా మేరా యువభారత్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఆల్విన్ కాలనీ డివిజన్, భూదే విహిల్స్ కాలనీ ఏర్పాటు చేస్తున్నట్లు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువమోర్చా ప్రబారి కాసం వెంకటేశ్వర్లు యాదవ్ , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ విచ్చేస్తున్నారు అన్నారు. రక్తదానం ప్రాణదానం అనే మహొత్తర కార్యక్రమంలో పాల్గొని ప్రాణదాతలు కావాలని యువతను కోరు తున్నాను అన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు, రామచందర్ రావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.



గురువారం గురు పౌర్ణమి పూజకు హజరు కావాలని కోరుతూ శివసాయి దేవాలయం, వాసవి శివనగర్ శ్రీ శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రతినిధులు కొండగల్ల అశోక్, దాచా అశోక్ గుప్తా లు, బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.-కాప్రా, మేజర్ న్యూస్

# టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, మీషోతో కెన్వ్యూ ఇండియాతో భాగస్వామ్యం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశం అంతటా వినియోగదారులకు రోజువారీ వెల్నెస్, పానీయాలు మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను విస్తృత ఎంపికలో అందించడానికి మీషో మాల్ టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ మరియు కెన్వ్యూ ఇండియాతో భాగస్వామ్యం కుదుర్చుకుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా, టాటా టీ, టెట్లీ మరియు టాటా కాఫీ వంటి టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ నుండి మరియు క్లీన్ అండ్ క్లియర్ ఫేస్ వాష్, జాన్సన్స్ బేబీ కేర్ ఉత్పత్తులు మరియు స్టేఫ్రీ సెక్యూర్ శానిటరీ ప్యాడ్లతో సహా కెన్వ్యూ ఇండియా నుండి ప్రసిద్ధ బ్రాండ్లు ఇప్పుడు మిలియన్ల మంది మీషో దుకాణదారులకు, ముఖ్యంగా టైర్ 2 ప్లస్ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ భాగస్వామ్యం ప్రారంభించిన నెలలోనే టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ మరియు కెన్వ్యూ ఇండియా రెండింటి నుండి ఆఫర్లపై ఆసక్తి పెరుగుతోందన్నారు. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ మరియు కెన్వ్యూ ఇండియా మీషోతో తమ భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకుంటున్నందున, అవి డిజిటల్ ఫస్ట్ వినియోగదారుల యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న మరియు విభిన్నమైన స్థావరాన్ని చేరుకుంటున్నాయన్నారు

# నాలుగు కోడ్‌లను రద్దు చేయాలి

## - సీపీఐ స్టేట్ సెక్రటరీ అందోజు రవీంద్రాచారి






హయత్ నగర్, మేజర్ న్యూస్ః కార్మిక చట్టాలను కాలరాస్తూ తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని సీపీఐ స్టేట్ సెక్రటరీ అందోజు రవీంద్రాచారి డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల నాయకులు సంయుక్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయని, కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ కేంద్రం హరిస్తున్నదన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పును, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలను భూస్థాపితం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా నాలుగు లేబర్ కోర్డ్ లను తెచ్చి పోరాటాల ద్వారా ఎనిమిది గంటల పని దినాలను సాధించుకుంటే ఈ కోడ్ల ద్వారా తిరిగి 12 గంటల పని దినాల వైపు కార్మికుల శ్రమను దోచుకునే విధంగా తీసుకొచ్చినటువంటి జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు వ్యవస్థను పూర్తిగా రద్దుచేసి పెర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ ని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలైనటువంటి ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా రిటైర్మెంట్ ఎంప్లాయ్ తిరిగి తక్కువ జీతంతో కొనసాగించడాన్ని వ్యతిరేకిస్తూ ఖాళీలలో నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని యావత్ భారత దేశ కార్మికులు హెచ్చరించారు. అంతకుముందు నిర్వహించిన ర్యాలీని హయత్ నగర్ సమీపంలోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్-2 నుంచి అంబర్పేట్ మీదుగా హయత్నగర్ ఎంపీడీవో ఆఫీస్ వరకు నిర్వహించారు. అక్కడ నుంచి వేలాది మందిగా భారీ ప్రదర్శన ర్యాలీని తోర్రూర్ చౌరస్తా వరకు నిర్వహించి రోడ్డు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు పలువురు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. కార్యక్రమంలో హయత్నగర్ మండల కార్యదర్శి శేసరాజు పల్లి శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా హర్సింగ్ నాయక్, బీవోసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశవర్ధన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, అబ్దుల్లాపూర్మెట్ సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి పబ్బతి లక్ష్మణ్, హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి మర్రి శోభన్, ఏఐటియూసి హయత్ నగర్ కార్యదర్శి గోల్కొండ నాగరాజు, బీవోసీ రాష్ట్ర సమితి సభ్యులు మందుల కృష్ణ, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు అరుణ ఉపాధ్యక్షురాలు సరిత, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు, రెండు మండలాల ఏఐటీయూసీ కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# అధికారులతో కలిసి సీసీ రోడ్డు పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో రూ.4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులను బుధవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు.ప్రజల సంక్షేమం,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు.శేరిలింగంపల్లి నియోక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిచేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు.సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,దాత్రి గౌడ్, హరికృష్ణ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోండి : సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తు కాంగ్రేస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి మహిళలకు సూచించారు. పట్టన మహిళా సమాఖ్య కార్యక్రమంలో భాగంగా బుదవారం తన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎన్.రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న తలంపుతో వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది. ఈ మేరకు స్వయం సహాయక సంఘాలు అలాగే స్త్రీ నిధి పథకం ద్వార వడ్డి లేని రుణాలను అందజేయడానికి కాంగ్రేస్ ప్రభుత్వం ముందుకు వచ్చిందని హర్షం వ్యక్తం చేస్తు గత రెండు సంవత్సరాలకు గాను త్వరలో రుణాల చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. డివిజన్‌తో పాటు సర్కిల్ 19 పరిధిలో గల మహిళా సంఘాలలో తమ పేరు నమోదుపై దృష్టి సారించాలని సీఎన్.రెడ్డి మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసియూసిడీ జాయింట్ కమీషనర్ దేవేందర్, ప్రాజెక్ట్ అధికారి వెంకట కిషన్ రావ్, సీఓ వెంకటయ్య, కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కార్లకు బ్లాక్ ఫిల్మ్ వాడితే కఠిన చర్యలు : ట్రాఫిక్ సీఐ కె శివ శంకర్

## జవ హర్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు బుదవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జోన్1 డిసిపి మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి జోన్ ఏసీపీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్లపై నిషేదిత బ్లాక్ ఫిల్మ్ వినియోగించడంపై సీఐ కె శివ శంకర్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా జమ్మిగడ్డ సాకేత్ రోడ్‌లో కారు డోర్ అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ వాడుతున్న వాహనాలను గుర్తించి అద్దాలకు వేసి ఉన్న బ్లాక్ ఫిల్మ్‌ను తొలగించి చలాన్లు విధించారు. ఈసందర్భంగా సీఐ కె శివ శంకర్ మాట్లాడుతూ...మోటారు వాహనాల చట్టం, ఆర్‌టిఏ నిబంధనల ప్రకారం కార్ల డోర్ అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ వినియోగిస్తే నేరం, ప్రజల భద్రతకు హనికరమన్నారు. బ్లాక్ ఫిల్మ్ వేయడం వలన లోపల కూర్చున్న వారిని చూడలేకపోవడం వల్ల అనేక నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. కారులో ఎంతమంది వెళ్లుతున్నారు, ఎవరెవరు వెళ్లుతున్నారనే దృశ్యాలు స్పష్టంగా కనిపించాలనే నిబంధన ఉన్నప్పటికి కొంత మంది కావాలని బ్లాక్ ఫిల్మ్‌ను వాడుతు యథేచ్ఛగా తిరుగుతున్నారని, అలాంటి వారిని ఉపేక్షించబోమని చెప్పారు.



వాహన యజమానులందరూ మోటారు వాహన చట్టం, ఆర్‌టిఏ నిబంధనలు పాటించాలని, బ్లాక్ ఫిల్మ్ వాడినట్లైతై యజమానులు వెంటనే తొలగించుకోవాలని సూచించారు. కారు అద్దాలకు ముందు, వెనక 70 శాతం, పక్కన ఉన్న అద్దాలకు 50 శాతం ఫిల్మ్‌ను వాడాలని చట్టం సూచించిందని పేర్కొన్నారు. బ్లాక్ ఫిల్మ్ వేసుకొని రెండో సారి పట్టుబడితే వాహనాలను జప్తు చేసి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించి కార్లకు బ్లాక్ ఫిల్మ్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈతనిఖీల్లో ట్రాఫిక్ ఏఎస్ఐలు అంజయ్య, శ్రీనివాస్‌తో పాటు కానిస్టేబుల్స్ గోవర్దన్ రెడ్డి, చంటి, రాజేష్ పాల్గొన్నారు.

## వికలాంగులకు బాసటగా నిలుస్తాం, డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తాం : పద్మారావు గౌడ్

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : రాష్ట్రం లోని వికలాంగుల హక్కుల సాధనకు ప్రభుత్వం పై వత్తిడి తెస్తామని, పింఛన్ల పెంపుతో పాటు ఇతర డిమాండ్ల పరిష్కారానికి తమ వంతు సహకరిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి నేతలు అందే రాంబాబు, కొల్లి నాగేశ్వర్ రావు, భువనేశ్వర్ ల ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం బుధవారం సికింద్రాబాద్ లో పద్మారావు గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి ఓ వినతి పత్రాన్ని అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో లో వికలాంగులకు సంబంధించి పొందు పరచిన హామీలను అమలు జరిపేలా వత్తిడి తేవాలని వారు విజ్ఞప్తి చేశారు. వికలాంగుల డిమాండ్లు సహేతుకమేనని, వారి ప్రయోజనాలకు మద్దతుగా నిలుస్తామని పేర్కొన్నారు.



సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072